# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 09 జూలై 2023


## చైతన్య రథయాత్రను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జీతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

**పీలేరు, జూలై 08 ప్రభాతవార్తః**

పీలేరు నియోజకవర్గ తెదేపా కుటుంబ సభ్యులకు, నాయకులకు కార్యకర్తలకు, బూతు కమిటీ సభ్యులకు తెలపడం ఏమనగా మనప్రియతమ నాయకులు తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ యాత్ర నియోజకవర్గంలో 10వ తేదీ సోమవారం 9.30 గంటలకు వాల్మీకిపురం వద్ద మదనపల్లె రోడ్డులో ఉన్న సబ్‌జైలు దగ్గర నుంచి ప్రారంభమై వాల్మీకిపురం బస్టాండు మీదుగా తరిగొండ మీదుగా గుర్రంకొండ చేరుకుని మధు ఫంక్షన్‌హాలు నందు భోజనం అనంతరం విడిది కేంద్రం దగ్గర రచ్చబండ నందు భవిష్యత్తు గ్యారంటీ బస్సు యాత్ర జరుగును కావున రాష్ట్ర కమిటీ అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు, తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కోరారు.

## రైతు బాంధవుడు డాక్టర్ వైఎస్ఆర్



**పులివెందుల, జూలై 8, ప్రభాతవార్త ః**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతు బాంధవుడని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. దివంగత వైఎస్ఆర్ జయంతి సందర్భంగా శనివారం పులివెందులలోని పాత బస్టాండు సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఏపీ వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ వైఎస్ అభిషేక్‌రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేకు కత్తిరించి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ప్రదాత, ఫీజు రీఎంబర్స్‌మెంట్ ప్రవేశపెట్టిన మహనీయుడు వైఎస్ఆర్ అన్నారు. ఏపీలో కొత్త ఒరవడికి నాంది పలికిన స్ఫూర్తి ప్రదాత వైఎస్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండ్రికి తనయుడి నివాళులు

### - ఇడుపులపాయ చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





**వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త ః**

తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం ఇడుపులపాయకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరుకున్నారు. ముందుగా హెలిప్యాడ్ వద్ద జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా కలెక్టరు విజయరామరాజు, జేసీ గణేష్‌కుమార్, డీఐజీ సెంథిల్‌కుమార్, ఎస్పీ అన్బురాజన్, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వైఎస్ఆర్ సమాధి వద్దకు చేరుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. మౌనం పాటించి ప్రార్థనలు చేశారు. అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వైఎస్ భారతి, వైఎస్ విజయమ్మ, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అలాగే ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపుసురేష్, రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు గోవిందురెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి, పోతుల సునీత, రమేష్‌యాదవ్, ఎమ్మెల్యేలు రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ సుధ రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లికార్జునరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, డిప్యూటి మేయర్ జఖియాఖనం, ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కలెక్టరు విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్, జేసీ గణేష్‌కుమార్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఇడుపులపాయలో సింహాద్రిపురం మండల ప్రజా ప్రతినిధులు, నాయకులతో సీఎం సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

## మహా నేత వైఎస్సార్‌కు ఘన నివాళులు



వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డా॥ సుధ.

**బద్వేలు అర్బన్, జూలై 08 ప్రభాతవార్త :**

దివంగత మహా నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి పురస్కరించుకొని శనివారం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని గుంతపల్లె రోడ్డు, నెల్లూరు బైపాస్ రోడ్డు, సిద్దవటం రోడ్ ఎన్జీవో కాలనీ వద్ద ఉండే వైఎస్సార్ కాంస్య విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ ఈగ యద్దారెడ్డి లు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఒక్క వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. పేదలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా ఉచిత వైద్య సేవలందించి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన మహోన్నత వ్యక్తి అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యనం దించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఎన్నో విధాలుగా ప్రజలకు చేయూతనందించిన నేత వైఎస్ఆర్ అని కొనియాడారు. అనంతరం సగర కార్పోరేషన్ ఛైర్మెన్ గానుగపెంట రమణమ్మ, స్టేట్ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి, మార్కె ట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు వంకెల పోలిరెడ్డి, బంగారు శీనయ్య, పుత్తా శ్రీరాములు, గానుగపెంట రమేష్ బాబు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు రాచపూడి సాయికృష్ణ, యర్రగొల్ల గోపాలస్వామి, నీటి సంఘం మాజీ అధ్యక్షులు సింగసాని శివయ్య, వైఎ స్సార్ సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు కామిరెడ్డి సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ దివంగత ముఖ్య మంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఒక సాధారణ రైతు కుటుం బంలో జన్మించి ప్రజా నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర ప్రజలందరికీ మంచి చేయాలని తపించిన మహనీ యుడని కొనియాడారు. చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రవేశపెట్టి, చదువుకే కాకుండా పేదలకు మెరుగైన వైద్యం అందాలన్న తపనతో ఆరోగ్య, 108 వాహనాలు ఏర్పాటు చేశారన్నారు. రైతే దేశానికి వెన్నెముకగా భావించిన ఆయన రైతులకు ఉచిత కరెంట్, వ్యవసాయ రుణాల మాఫీలతో ఇప్పటికీ అన్నదాతల ఆదరాభిమానాలు పొందిన మహనీయుడని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాగిమాను ప్రతాప్ కుమార్, గొడుగునూరు ప్రతాప్, సరిటాల మౌలాలి, షఫి, రమణా రెడ్డి, గాజులపల్లె కేశవ రెడ్డి, తోటా నాగేశ్వరరావు, పంగా నారాయణ రెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, పంగా చెన్నకృష్ణారెడ్డి, కౌన్సిలర్‌లు బండి చెన్నయ్య, దుద్దుకూరు సత్యనారాయణ, డీలర్ బుజ్జి, బిజ్జం రమణ, అనిల్ కుమార్ రాజుతో పాటు పలువురు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి



వైఎస్సార్ జయంతిని జరుపుకుంటున్న వైసీపీ కుటుంబ సభ్యులు

**పీలేరు, జూలై 08 ప్రభాతవార్తః**

దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతుల ఆశాజ్యోతి, పేదల పక్షపాతి అని పీలేరు ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి అన్నారు. శనివారం పీలేరు మార్కెట్ కమిటీ ప్రాంగణంలో వైఎస్సార్ 74వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్‌చేసి వైఎస్సార్‌కుటుంబ సభ్యులకు పంచిపెట్టారు. అనంతరం పార్టీ అభిమానులతో కలిసి పీలేరు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంచిపెట్టారు. 100 పడకల ప్రాంతీయ నిర్మాణ పనులను వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్, కాంట్రాక్టరు వైఎస్సార్ కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ మిథున్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిల సహకారంతో పీలేరుకే తలమానికమైన ప్రాంతీయ వైద్యశాల త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నదన్నారు. ఈకార్యక్రమంలో కార్పోరేషన్ డైరెక్టర్ పూజారి నాగరాజమ్మ, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, సర్పంచి హబీబ్‌బాషా, వైస్ ఎంపీపీలు, ఎన్‌వి.చలపతి, హరిత, ఎంపీటీసీ కంభం నరసింహారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు వైకాపా నాయకులు జీవి.రాకేష్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పథకాలు అమలు చేయడం వైఎస్ఆర్‌కే సాధ్యం

### - వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ, కుటుంబ సభ్యులు.

**వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త ః**

పేద ప్రజల కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే సాధ్యమైందని తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్దకు ఉదయం 8.00గంటలకు తెలంగాణ వైఎస్ఆర్‌పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, తన తల్లి విజయమ్మ, కుమార్తె అంజలి, కుమారుడు రాజారెడ్డితో కలిసి విచ్చేశారు. అనంతరం దాదాపు గంటపాటు వైఎస్ఆర్ ఘాట్ వద్ద కూర్చుని చర్చి ఫాదర్లచే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం తల్లి వియమ్మతో కలిసి తన తండ్రి వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి ఆమె ఘనంగా నివాళులర్పించారు. అలాగే సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేశారు. అక్కడికి వచ్చిన వైకాపా నాయకులతో ఆమె కాసేపు ముచ్చటించారు. అనంతరం వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ఆర్ గొప్ప నాయకుడు అన్నారు. వైఎస్ఆర్‌ను గుర్తుకు తెచ్చుకునే అవకాశం మరోసారి వచ్చిందన్నారు. ఆయన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని, ఎందుకంటే రుణ మాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో ఆయన శాశ్వతంగా నిలిచిపోయారని షర్మిల అన్నారు. ముస్లిం మైనార్టీలకు విద్య, ఉద్యోగాల్లో 4శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో 46 లక్షల పేదలకు ఇళ్లు కట్టించి ఇచ్చిన ఘనత ఆయనకే సాధ్యం అయిందన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల హృదయాలను వైఎస్ఆర్ దోచుకున్నారన్నారు. వైఎస్ఆర్‌ను అభిమానించే ప్రతి ఒక్కరికీ మన స్ఫూర్తిగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సీఎం వైఎస్ జగన్ బాబాయ్ వైఎస్ సుధీకర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసి డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, మాజీ సర్పంచి ఆర్ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి, అయ్యవారిపల్లె సర్పంచి రామగ ఒగిరెడ్డి, ఎంపీటీసీలు భారతి, శ్రీనివాసులు, వైకాపా నేత కృష్ణయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ఎస్‌ఎఫ్ బాషా, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు రవిశంకర్‌గౌడ్, వార్డు మెంబరు ముత్యాల ఆంజనేయులు, శ్రీనివాసులు, గౌస్, మదార్‌షావలి, కమతం రాజా, కోఆప్షన్ సభ్యుడు హసనయ్య, తెలంగాణ నాయ కులు పాల్గొన్నారు.

## గుంతలమయంగా ప్రధాన రహదారి

### వాహనదారులకు ఇక్కట్లు - పట్టించుకోని అధికారులు



**బద్వేలు, జూలై 08 ప్రభాతవార్త :**

బద్వేలు-సిద్దవటం ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. బద్వేలు పట్టణానికి 4 కిలో మీటర్ల దూరంలో ఉన్న బయనపల్లె సబ్ స్టేషన్ వద్ద రోడ్డు దయనీయంగా మారినా పట్టించుకునే నాథుడే లేరు. నిత్యం ఎమ్మెల్యే ఈ రహదారిలో తిరుగుతున్నా, ఉన్నతాధికారులు వస్తున్నా గుంతలమయంగా మారిన రహదారి మరమ్మత్తులకై చర్యలు తీసుకోవడం లేదని వాహనదారులు మండిపడుతున్నారు. నిరంతరం వందలాది వాహనాలు ఈ ప్రధాన రహదారి గుండా రాకపోకలు సాగిస్తుంటాయి. పెద్ద వాహనాలకు ఇబ్బంది లేకున్నా ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు లాంటి చిన్న చిన్న వాహనదారులు పూర్తిగా ఇక్కట్లకు గురవుతున్నారు. కొన్ని నెలల క్రితం ఈ రహదారి నిర్మించినప్పటికీ గుంతలమయంగా మారిన ప్రధాన రహదారిపై అతుకులు వేసినప్పటికీ అవి నిలబడకపోవడంతో పూర్తిగా రోజు రోజుకూ తీవ్ర ఇబ్బందికరంగా మారుతోంది. వెంకటశెట్టిపల్లె సమీపంలో కూడా రోడ్డంతా దయనీయంగా మారింది. ప్రధాన రహదారి నిర్మించే సమయంలో కొన్ని రోజుల పాటు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే రోడ్డు దెబ్బతినడమే కాకుండా వర్షా కాలంలో పూర్తిగా రహదారులు కుంగి పోతున్నాయి. దీని వలన వాహనాలు కూడా పూర్తిగా దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రధాన రహదారిపైన వాహనాల వేగం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో దగ్గరికి వచ్చే అంత వరకూ గుంతలు కనపడకపోవడం, వర్షా కాలంలో గుంతల నిండా నీరు ఉండడం వలన కనపడక పోవడంతో వాహనం ఒక్కసారిగా గుంతలో పడి ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఏర్పడింది. నిరంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ రహదారి గుండా ప్రయాణిస్తున్నా ఈ రహదారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాహనదారులు, ప్రజలు మండిపడుతున్నారు.

# ప్రజాప్రతినిధులు, అధికారులతో ఇడుపుల పాయలో సమీక్ష

### ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి



**వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త ః**

పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం.. అలుపెరగకుండా శ్రమిస్తున్న సింహాద్రిపురం మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులకు.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సహకారం అందిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా.. మొదటి రోజు శనివారం మధ్యాహ్నం వైఎస్ఆర్ ఘాట్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు ముగించుకుని ఇడుపులపాయ నెమళ్ల పార్కు వద్దకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. అక్కడి ప్రేయర్ హాలులో సింహాద్రిపురం మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి.. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా.. సొంత నియోజకవర్గ ప్రజలపై ఉన్న మమకారం, స్థానిక బంధువులు, స్నేహితులు, సన్నిహితులను ఒకేచోట కలిసిన ఆనందంతో.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. నియోజకవర్గ నాయకులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. "నాన్న చనిపోయాక.. మీరంతా అందించిన ప్రోత్సాహం, సహకారం, మనోధైర్యంతో ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ ముందు నిలిచి మీ అందరి మేలు కోసం పాటుపడుతున్నాను అంటూ.. పులివెందుల సొంత నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండల ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సవినయంగా తెలియజేశారు. ఈ సందర్భంగా.. పాడా అభివృద్ధి పనుల పురోగతిపై.. రాష్ట్ర ముఖ్యమంత్రికి కలెక్టర్ విజయ్ రామరాజు క్లుప్తంగా వివరించగా... సింహాద్రిపురం మండలం పరిధిలో పాడా, ఇతర శాఖల ద్వారా జరుగుతున్న మొత్తం అభివృద్ధి పనుల పురోగతిపై.. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి క్షుణ్ణంగా వివరించారు. అనంతరం పలువురు నాయకులు.. మండలంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రికి సలహాలు ఇవ్వగా పలువురు నాయకులు పలు అంశాలపై ముఖ్యమంత్రికి వినతి పత్రాలను అందివ్వడంతో పాటు, నేరుగా ముఖ్యమంత్రికి విన్నవించారు. రైతు దినోత్సవం నాడే.. మండలానికి సంబంధించి రూ.17 కోట్ల క్రాప్ ఇన్సూరెన్స్ కూడా మండల రైతులకు అందిందని.. నష్టపోయిన ప్రతి చీనీ రైతుకు ఈ సారి నష్టపరిహారం అందిందని మండల రైతులు ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యక్తిగతంగా రైతులకు వ్యవసాయ పరికరాలు, అలాగే 70% సబ్సిడీతో మైక్రో న్యూట్రీయంట్స్ అందివ్వాలని కోరారు. ఉద్యాన శాఖకు సంబంధించి సింహాద్రిపురం మండలం ముద్దనూరు డివిజన్ పరిధి నుండి పులివెందుల డివిజన్ లో విలీనం చేయాలని కోరారు. సోయాబీన్ పంట సాగుకు సబ్సిడీ విత్తనాలు అందివ్వాలని కోరారు. అరటి పంట నారు కోసం అరటి పిలకల పంపిణీ చేయాలని ముఖ్యమంత్రిని పలువురు రైతులు కోరారు. పైడిపాలెం ఆర్ అండ ఆర్ ప్యాకేజీ క్రింద రూ.32 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసారు. దీనికి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.. ఇంకా పెండింగ్ లో ఉన్న 61 మందికి సంబంధించి సోషల్ ఆడిట్ చేపట్టి పరిహారం త్వరగానే అందేలా చర్యలు చేపడతామన్నారు. చిత్రవతి, పైడిపాలెం ప్రాజెక్టుల్లో.. పూర్తి సమర్థ్యంతో నీళ్ళు నిల్వ చేయడం కోసం వందల కోట్లు ఖర్చు చేయడం గర్వించదగ్గ విషయం అని.. తద్వారా ప్రాజెక్టులకు సంబంధించి ఎక్కడైనా లీకేజీలు ఉంటే.. వెంటనే.మరమ్మతులు చేపట్టడం జరుగుతుందన్నారు. డాక్టర్ రాసిచ్చిన చీటీతో మందుల షాపులల్లో 50% రాయితీతో.. మందులు విక్రయించే విధానాన్ని అమలు చేయాలని ఒక స్థానిక నాయకుడు కోరారు. అంతేకాకుండా.. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా.. ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మీరు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి.. సింహాద్రిపురం మండలం కొనసీమ లాగా పచ్చదనంతో కలకళలాడుతోందన్నారు. ఇదంతా మీ చలువే అని.. మీ సారథ్యంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం మా అదృష్టం అంటూ.. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సింహాద్రిపురం పంచాయతీకి సంబంధించి ముస్లిం సమావేశ మందిరం, ఈద్గా ఏర్పాటు చేయాలని కోరుతూ.. నిదానంగా సాగుతున్న షాదీ ఖానా పనులను వేగవంతం చేయాలని ఓ ముస్లిం సోదరుడు కోరగా.. మండలానికి ఒక ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని పలువురు కోరాగా.. బీసీ హాస్టల్ కూడా మంజూరు చేయాలని మరొకరు కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపి అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ధనుంజయ రెడ్డి, ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ గణేష్ కుమార్, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, సింహాద్రిపురం జెడ్పిటిసి ఝాన్సి రాణి, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ వి.రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలోప్రాణాలు విడిచిన ఇద్దరు ఉద్యోగులు

### - ఆలంఖాన్‌పల్లె వద్ద ఘోర రోడ్డు ప్రమాదం - మృతుల్లో ఒకరు వాహన తనిఖీ అధికారి

### - మరొకరు అతని కింది స్థాయి ఉద్యోగి

### - లారీ దూసుకురావడంతో ఇరువురు అక్కడికక్కడే మృతి



**కడప క్రైం, జులై 8, ప్రభాతవార్త:**

కడప నగర శివార్లలోని ఆలంఖాన్‌పల్లె ఽకూడలి వద్ద శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో విధులు నిర్వహిస్తున్న కడప రవాణాశాఖలో పని చేస్తున్న వాహన తనిఖీ అధికారి శివప్రసాద్‌తో పాటు ఆయన సహాయకుడు కేశవులు అక్కడికక్కడే మృతి చెందారు. విధి నిర్వహనలో అంకిత భావంతో పని చేసే వీరిపై మృత్యువు రూపంలో లారీ దూసుకొచ్చింది. రెప్పపాటులో రోడ్డు పక్కగా నిల్చున్న వారి కారు మీదికి లారీ దూసుకు రావడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో వారు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కడప రవాణా శాఖలో పనిచేస్తున్న బ్రేక్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ డ్యూటీలో భాగంగా వాహనాల తనిఖీలో భాగంగా శనివారం 2 గంటల సమయంలో కడప నగర శివార్లలోని కడప-కర్నూలు జారీయ రహదారి ఇర్కాన్ సర్కిల్ వద్దకు వెళ్లారు. అతనితో పాటు అతని సహాయకుడు కేశవులు ఇరువురు కారులో అక్కడికి వెళ్లి కారు ఓ వైపు ఆపి విధి నిర్వహణలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో చెన్నూరు వైపు నుంచి వచ్చి ఓ లారీ డివైడర్‌ను ఢీకొంది. దాన్ని తప్పించే క్రమంలో ఓ టిప్పర్ రోడ్డు పక్కన విధులు నిర్వహిస్తున్న శివప్రసాద్, కేశవులను ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఇన్‌ఛార్జి డీటీసీ నిరంజన్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో రిమ్స్ మార్చురీలోని మృతదేహాలను ఉపరవాణా ట్రాన్స్‌పోర్టు కమిషనర్ బసిరెడ్డి పరిశీలించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి అన్ని విధాలా ఆదుకుంటామని మృతుల కుటుంబాలకు హామీ ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న ఇరువురు కుటుంబ సభ్యులు శివప్రసాద్, కేశవుల సతీమణులతో పాటు కేశవ్ పిల్లలు అక్కడకు చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు. శివప్రసాద్‌తో పాటు కేశవులతో పరిచయం ఉన్న రవాణాశాఖ ఏజెంట్లు, స్నేహితులు బంధువుల పెద్దఎత్తున రిమ్స్‌కు చేరుకొని తమ బాధను వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై చెన్నూరు ఎస్సై శ్రీనివాసులురెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా వాహనాల తనిఖీ చేస్తున్న అధికారిపైనే అతివేగంగా వచ్చిన వాహనం అదుపు తప్పి ఈ ప్రమాదానికి గురి కావడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు మితిమీరిన వేగంతో ప్రయాణించడం, అర్ధరాత్రి మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి

## జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

**మదనపల్లె, జులై 8 ప్రభాతవార్త :**



ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహావ్యక్తి దివంగత నేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే నవాజ్‌బాషా కొనియాడారు. వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకొని మార్కెట్‌యార్డులో రైతులకు, పేదలకు అన్నదానం చేశారు. తొలుత తట్టివారిపల్లె వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబునాయుడు వ్యవసాయం దండగా అన్న విమర్శించి అబాసు పాలయ్యారన్నారు. 2004లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఐదేళ్ళలో వ్యవసాయానికి సంబందించి అనేక కార్యక్రమాలు అమలు చేయడంతో సుబిక్షంగా బతికారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను తనయుడు ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి నెరవేర్చుతున్నారన్నారు. పాదయాత్రలో ప్రజలకు చేసిన ప్రతి హామీని నెరవేర్చుతున్నారన్నారు. మ్యానిఫెస్టులో పొందుపరిచిన నవరత్నాల పథకాల్లో 98శాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ప్రజలకు పలు సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసి పేద ప్రజలను అన్ని విధాల ఆదుకొంటోందన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమని, పేదలకు ఇండ్లు, ఫీజు రియంబర్స్‌మెంటు, డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ రుణాలు, వృద్దులకు, వికలాంగులకు, వితంతులకు పెన్షన్లు పెంపు లాంటి పథ కాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో నిలిచారన్నారు. ముఖ్యమంత్రి జగన్ తండ్రిని మించిన తనయునిగా జనంమెచ్చిన నాయకునిలా ప్రజల్లో నిలిచిపోయారన్నారు. దుబ్బిగానిపల్లెలో సర్పంచ్ బుడ్డయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ఆయన పథకాలను సర్పంచ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, సర్పంచ్ సిద్దల దీప, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, జబ్బల శ్రీనివాసులు, కౌన్సిలర్లు ఆర్.వెంకటశివారెడ్డి, వెంకటరమణ, శివయ్య, రామక్రిష్ణారెడ్డి, శ్రీనివాసులు, పాల్ చంద్రశేఖర్, సిద్దల వేమారెడ్డి, విశ్వం అంజి, తదితరులు పాల్గొన్నారు.

# పశుసంపద పెంపుకు ప్రభుత్వం పెద్దపీట

## ఎమ్మెల్యే నవాజ్‌బాషా

**మదనపల్లె, జులై 8 ప్రభాతవార్త :**



పశుసంపదను పెంపొందించేందుకు వైకాపా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శనివారం పట్టణంలోని పశువైద్య ఆసుపత్రి ఆవరణంలో పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు దినోత్సవం సందర్భంగా డాక్టర్ వైఎస్ఆర్ నియోజకవర్గ స్థాయి పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ప్రారంభం కావడంతో పాడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ ప్రయోగశాలలో పలు రకాల పశువుల వ్యాధుల నిర్ధారణ చేసి మెరుగైన వైద్యచికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. చర్మవ్యాధి, పాలు, పేడ, రక్తపరీక్షలు లాంటివి చేసి పశువులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పశుసంపతికోసం అనేక పథకాలను ప్రవేశపెట్టా రన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, పశువైద్యశాఖ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ కోటేశ్వర్‌రావు, ఏడిలు డాక్టర్ రోహిణి, విశ్వేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల పోరాటంతో సమస్య పరిష్కారం

## జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్

**మదనపల్లె, జులై 8 ప్రభాతవార్త :**



రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి పోరాటాలతో ఈపిఎఫ్, ఈఎస్ఐ సమస్య పరిష్కారం అయిందని జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మున్సిపాలిటి పరిధిలో ఇంటింటా చెత్త సేకరణకు ఆటోలు తెప్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పెత్తందారివ్యవస్థను లేకుండా చేస్తానన్న ముఖ్యమంత్రి స్వచ్చసంకల్పం క్లాప్ ఆటో డ్రైవర్ విషయంలో దళారీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. దళారీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి క్లాప్ ఆటోలను డ్రైవర్లకు అప్పచెప్పాలని కోరారు. మున్సిపాలిటీలో క్లాప్ ఆటోలు తిరుగుతున్నా ఏజెన్సీలు అన్యాయం చేస్తున్నారన్నారు. స్వచ్ఛ సంకల్పం క్లాప్ ఆటోడ్రైవర్లకు కనీస వేతనం రూ.18,500 లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పుణ్యమూర్తి, అషీప్, రెడ్డిప్రసాద్, లోహత్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# పేదల హృదయాల్లో వైఎస్ఆర్

## కురబలకోటలో వైఎస్ఆర్ జయంతి

**కురబలకోట, జులై 8 ప్రభాతవార్త :**



కురబలకోట మండలంలో స్వర్గీయ డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతిని శనివారం వైఎస్ఆర్ సిపి నాయకులు నిర్వహించారు. మండల కేంద్రమైన కుర బలకోటలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాదంవారిపల్లెలో మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాపతిరెడ్డి, ఎంపిటిసి ఎసానుల్లాలు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికి శాశ్వితంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ముస్తాక్, కన్వీనర్లు హరినాథ్‌రెడ్డి, అహమ్మద్, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో రాజన్న ముద్ర మారదు

**జమ్మలమడుగు, జులై 8, ప్రభాతవార్త:**



వైఎస్ఆర్ జయంతి సందర్భంగా జమ్మలమడుగు మండలంలోని దేవగుడి గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం వైసీపీ నాయకులతో కార్యకర్తలతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్‌లో పేజీలు మారొచ్చు కానీ ప్రజల గుండెల్లో రాజన్న ముద్ర మారదన్నారు. కార్యక్రమంలో వైసీపీ యువజన కార్యదర్శి మలికిరెడ్డి హనుమరెడ్డి, పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, 2వ వైస్‌ఛైర్మెన్ సింగరయ్య, మార్కెట్ యార్డు ఛైర్మన్ రమణారెడ్డి, ఏపీహెచ్‌డీసీ ఛైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు తలారీ నరసింహులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు, వైఎస్ఆర్‌సీపీ అభిమానులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి

**ఖాజీపేట జులై 8, ప్రభాతవార్త**



సందర్భంగా ఖాజీపేట మండలంలోని కేసుంకేసుల గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించిన ఏపీ ఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ శ్రీ. దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి ఖాజీపేట మండల అధ్యక్షుడు అబూ బకర్ సిద్దిక్ ఈ కార్యక్రమంలో ఖాజీపేట ఉప మండల అధ్యక్షుడు దుగ్గిరెడ్డి సిద్దు గారి భాస్కర్ రెడ్డి, దుగ్గిరెడ్డి మురళి మోహన్ రెడ్డి, తవ్వారిపల్లి సర్పంచ్ తవ్వ అమరేశ్వర్ రెడ్డి సుంకేసుల వార్డ్ మెంబర్ వైఎస్సార్సీపీ నాయకుడు దుగ్గిరెడ్డి కొండారెడ్డి వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 14న విశ్వంలో ప్రాంగణ ఎంపికలు

**కురబలకోట, జులై 8 ప్రభాతవార్త :**



అంగళ్ళు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 14న ప్రాంగణ ఎంపికలు నిర్వ హించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.రమణారెడ్డి తెలిపారు. హైదరాబాదుకు చెందిన ఎం ఎస్ఎన్ లేబరట్రీస్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తుందని 2020, 21, 22, 23 సంవత్సరాల్లో ఉత్తీర్ణులు అయిన డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు ఈ ఎంపికల్లో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ యువతను ఆయన కోరారు.

# హోల్‌సేల్ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు

## అధ్యక్ష, కార్యదర్శులుగా రమణారెడ్డి, దేవాప్రసాద్

**మదనపల్లె, జులై 8 ప్రభాతవార్త**



మదనపల్లె హోల్‌సేల్ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శనివారం పట్టణంలోని దేశాయ్ లాడ్జిలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దేవ ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కోశాధికారిగా శ్రీరాములును ఎన్నుకొన్నారు. అందరిని కలుపుకొని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

# రోడ్డు సమస్యను పరిష్కరించమని కోరితే దాడి చేస్తారా?

**రామసముద్రం, జులై 8 ప్రభాతవార్త:**



రామసముద్రం మండలం కాప్పల్లె పంచాయితీ, బాపనవారిపల్లె గ్రామస్థులు రోడ్డు సమస్యలను పరిష్కరం చేయాలని అడిగినందున ఎమ్మెల్యే నవాజ్‌బాషా అనుచరులు గ్రామస్థులపై దాడి చేయడం సిగ్గుచేటని రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేస్ ఆగ్రహం చెందారు. బాపనవారిపల్లె గ్రామంలో ఆయన పర్యటించారు. బాధితులతో మాట్లా డుతూ తమ ఊరికి రోడ్డు సౌకర్యం కల్పించాలని చాలారోజులుగా కోరుతున్నా పట్టించుకోకపోవడం పట్ల ఎమ్మెల్యను ప్రశ్నించినప్పుడు ఆసహనంతో ఎమ్మెల్యే తన అనుచరులతో గ్రామస్థులపై దాడిచేయడం హేయమైన చర్యని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్థులు దారి ఏర్పాటు చేసుకోవడానికి జేసిబి ఖర్చులు గానూ 5వేలు వితరణగా బాధితుడు సుధాకర్‌వద్ద అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బాపనవారిపల్లెకు పక్కారోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ బాధలను తెలుగుదేశం నాయకులను విన్నవించారు. వెంకటేష్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ఓపికగా ప్రశ్నించిన వారికి సమాదానాలు చెప్పాలి గాని తిరగబడడం ప్రజాస్వామ్య పద్దతి కాదని సూచించారు. గతంలో ఎమ్మెల్యే నవాజ్ బాషా గడప గడపకు ప్రోగ్రాంలో తిరిగే టప్పుడు సమస్యలు పరిష్కరించకపోగా అనేక సమస్యలు సృష్టించుకొన్నారని తెలిపారు. ప్రశ్నించే ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అమ్మచెరువు మిట్టలో సిపిఐకి చెందిన మహిళ ఇంటిజాగా విషయమై ప్రశ్నిస్తే ఆమెమీద ఎదురు దాడికి ప్రయత్నించారన్నారు. నాలుగువార్డులో శ్యామల అనే మహిళ ఇంటిబిల్లు ఇవ్వలేదని పశ్నిస్తే ఆమెపట్టాలాక్కొని పోయారని గుర్తు చేశారు. చేనేత కార్మికులు రోడ్డు వేయలేదని ప్రశ్నిస్తే ఏకంగా పోలీసులు చేత కేసు పెట్టి వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ప్రశ్నించిన వారిని కూర్చోబెట్టారని మండిపడ్డారు. చీకులు బైలు పంచాయితీలో సర్పంచ్ ప్రభాకర్ పేరు లేకుండా సచివాలయం ప్రారంభోత్సవం చేశారని నిన్నదుబ్బిగానిపల్లె పంచాయితీలో సొంత పార్టీ సర్పంచ్ బుడ్డయ్యకూడా తిరుగు బాటు చేసి పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ఆరో వార్డు ప్రసాద్‌బాబు తనకు పోటోకాల్ ఇవ్వలేదని అలాగే కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పోటకాల్ పాటించడం లేదని సమావేశం మధ్యలోనే వెనుతిరిగాడు. కార్యక్రమంలో విజయమ్మ, శ్రీనివాసులు, సాగర్, సుధాకర్, మహిళలు గ్రామాలు పాల్గొన్నారు.

# జన హృదయనేత డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**రామసముద్రం,జులై 8 ప్రభాతవార్త:**



ఈరోజు స్వర్గీయ డాక్టర్‌వైఎస్. రాజశేఖర్‌రెడ్డిగారి జయంతి సందర్భంగా మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు మండల కార్యాలయంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డిగారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్వీనర్ బాస్కర్‌గౌడు మాట్లాడుతూ తెలుగు జాతి ఉన్నంతకాలం ప్రజల గుండెల్లో వైఎస్ఆర్‌గారు చిరస్థాయిగా నిలిచి పోతారని, రైతుని రాజుని చేసిన మొట్టమొదట ముఖ్యమంత్రిగా గొప్ప హృదయం ఉన్న నేతగా రైతుల హృదయంలో నిలిచి ఉంటారని, ప్రతి పేదవాడికి అత్యాధు నిక వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా అందించి ప్రతి పేదవాడి కన్నీటిని తుడిచిన జయ హృదయనేత అని తెలిపారు. అనంతరం అక్కడికి వచ్చిన కార్యకర్తలకు నాయకులు స్విట్లుఅందజేసి అనంతరం పేదలకు భోజనాలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల వైఎస్ ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ మన సున్న ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రైతులకు ఉచిత కరెంటు ఆరోగ్యశ్రీ విద్యార్థ లకు ఫీజులు, అవ్వాతాలకు పెన్షన్లు పెంచిన ఘనత రాజవేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. 104,108సృష్టికర్తప్రజలమెచ్చిన నాయకుడు అన్నారు. కార్యక్రమానికి మాజీ టెలికం మెంబర్ కోలాహరినాథ్‌రెడ్డి బండ్లప్రభాకర్ రాదారెడ్డి, ప్రకాష్, తిప్పరాజు, ఉదయ్‌శంకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఉదయ్ సచివాలయ కన్వీనర్లు మంజునాథ్ వాటర్‌షామి, ఇమ్రాన్, బాబామస్తాన్ రాజు, క్రిష్ణప్ప కొమ్ము నారాయణ శివ ప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఆసియా యూనివర్శిటి మిట్స్ పరిశోదనలు

## మిట్స్‌ను సందర్శించిన డీన్‌లు

**కురబలకోట, జులై 8 ప్రభాతవార్త :**



ప్రఖ్యాతిగాంచిన ఆసియా యూనివర్శిటి తైవాన్‌తో మిట్స్ ఎంఓయు కుదర్చుకొంది. తైవాన్ యూనివర్శిటికి చెందిన డీన్‌లు ఐదుగురు మిట్స్ కళాశా లను సందర్శించి ఇక్కడి విద్యాబోధన, బోధనా వసతులను కొనియాడారు. ఇందులో భాగంగా తమ కళాశాల అకడమిక్ ఎక్సలెన్స్‌ను పెంచడానికి ఇంటర్న షిప్‌లు, శాఖాహార, ఇతర వర్చువల్ సమగ్ర కార్యకలాపాలు తదితర అంశాలపై విద్యా కార్యకలాపాల గురించి డీన్‌లు చర్చించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ తెలిపారు. తదుపరి విద్యాసహకారం కోసం కాలేజ్‌ఆఫ్ ఇన్‌ఫర్ మేషన్ ఇంజనీరింగ్‌తో ఒప్పందం సంతకం చేశారని ప్రిన్సిపాల్ తెలిపారు. కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంటు కూడా ఎంఓయు కుదర్చుకొన్నారని తెలిపారు. డీన్‌లు ప్రొఫెసర్ యింగ్ హువామయ్‌చెన్ మాట్లాడుతూ ఇదివరకే మిట్స్ కళాశాల నుంచి 25మంది విద్యా ర్థులు ఎంఎస్ డిగ్రీ చేశారిన, మరో ముగ్గురు పిహెచ్‌డిలు చేస్తున్నారని మిట్స్ కళాశాల నుంచి మెరిట్ విద్యార్థులను ఆసియాయూనివర్శిటికి పంపి వారి ఉనత్న చదువుతుకు సహకరించిన కరస్పాండెంట్ ఎన్. విజయభాస్కర్‌చౌదరిని ప్రత్యే కంగా అభినందించారు. విద్యార్థి ప్యాకెల్టి, ఇంటర్నషిపల్‌కు పరిశోదనా పరంగా మిట్స్‌లో పనిచేస్తయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీమంతుబసు, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ రామనాథన్, కమల్‌బాషా పాల్గొన్నారు.

# అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

**ప్రొద్దుటూరు అర్బన్ జులై 8, ప్రభాతవార్త**

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద బిక్షాటన చేస్తూ సీరిగెపల్లెకి చెందిన పోలిమైనా బాలుపెద్ద (27)అనే వ్యక్తి ఈనెల 8వ తేదీన మరణించగా అతనికి బంధువులు ఎవరూ లేకపోవడంతో స్థాని క రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ గంగాధర్ మేహెల్ప్యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణరావుకి ఫోన్ ద్వారా సంప్రదించగా మోరే లక్ష్మణరావు వెంటనే స్పందించి ప్రొద్దుటూరులోని హిందూ స్మశాన వాటికలో సాంప్రదాయ ప్రకారం అంతక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ మోరే లక్ష్మణరావు, సీఈవో మల్లికార్జున్, సుభాహన్, సుబ్బయ్య, విజయ్, వల్లి, చంద్ర పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**మదనపల్లెక్రైం, జులై 8 ప్రభాతవార్త:**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా ఆసుపత్రిలో రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నవాజ్‌బాషా ముఖ్యఅతిధిగా హాజరై రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వార్డుల్లోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రానికి అందించిన సేవలు ఎన్నటికి మరువలేనివన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. అందరూ లబ్ది పొంది ప్రగతి పథకంలో రాణిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కూడా తండ్రిబాటలోనే నడుస్తూ ఆయన ఆశయస ఆధనకోసం పనిచేస్తున్నారన్నారు. తండ్రి ప్రవేశ పెట్టిన పథకాలను కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకాచలతపి, నూర్‌అజాం, ఆసుపత్రి ఆర్ ఎంఓ ప్రసాదరాజు, డాక్టర్లు, కౌన్సిలర్లునాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

**మదనపల్లెక్రైం, జులై 8 ప్రభాతవార్త :**

పట్టణంలోని సాయిబాబగుడి పంక్షన్ హాలులో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిం ది. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కొత్త ఇం డ్లు పాఠశాల స్కౌట్ మాస్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే నవాజ్‌బాషా ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఆర్థోవైద్యులు నిరీష్‌రెడ్డి వారి బృందం సభ్యులు రోగులను పరీక్షించి చికిత్స అందించారు. మదనపల్లె పరిసర ప్రాంతాలకు చెందిన రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలు పొందారు. ఆర్థోకేసులను పరీక్షించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజసేవలో రాణించాలన్నారు. ఇందులో భాగంగా స్కౌట్ మాస్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రోగులకు సేవలు అందించడం అనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి, పాఠశాల సిబ్బంది, డాక్టర్లు, రోగులు పాల్గొన్నారు.

# వెలుగు పాఠశాలలో వైఎస్ఆర్ జయంతి

## హాజరైన మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి

**మదనపల్లె, జులై 8 ప్రభాతవార్త :**



పట్టణంలోని అమ్మచెరువుమిట్ట సమీపంలోని వెలుగుస్కూల్‌లో దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు జరిగాయి. శనివారం జరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మస్తాన్‌రెడ్డి, సురేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి చేతుల మీదుగా పిల్లలకు అల్పా హారం, వృద్దులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ మస్తాన్‌రెడ్డి గొప్ప మనసుతో దివ్యాంగులకు, వృద్దులకు చీరలు అందజేశారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి దాతృ త్వం కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజేంద్ర నాయుడు, కోటూరి ఈశ్వర్, భువనేశ్వరీసత్యా, గిరిజాసాయిశేఖర్‌రెడ్డి, కొండా నగేష్, వెలుగు సెక్రటరి ఎం.ఉదయమోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, సిబ్బంది, చిన్నారులు, వృద్దులు పాల్గొన్నారు.

# మాలేనత్తంలో సర్పంచ్ సురక్ష పథకం

**రామసముద్రం, జులై 8 ప్రభాతవార్త:**



మాలేనత్తంలో సర్పంచ్ సురక్షపథకం మండలంలోని మాలేనత్తం పంచా యితీలో సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి, ఎంపిటిసి పార్వతమ్మ మండలంలోని ఏ అధికారిని కాని ఏ మండల పరిధిలో నాయకులని కానీ పిలవకుండా ఎంపిటిసితో కలసి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి 11అంశాలు ప్రజలకు చేరేలా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు సర్టిఫికెట్‌లను అందించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నేను వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ రెబల్ సర్పంచ్ కావడంతో ఎమ్మెల్యేతో సహా నన్ను మండల స్థాయిఅధికారులు కానీ, నాయకులు కూడా నాకు సపోర్ట్ చేయలేదని, అయినా కూడా నేను దైర్యంతో 24 గంటలూ ప్రజాసేవ చేస్తూ రాబోయే ఎన్నికల్లో మా పంచాయితీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అధిక మెజారిటీ తెప్పిస్తానని ఆయన తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ప్రయోగశాల ప్రారంభం

**జమ్మలమడుగు, జులై 8, ప్రభాతవార్త:**



ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ ప్రయోగశాలను శనివారం ఎమ్మెల్యే డా.మూలే సుధీర్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు ఇరగం రెడ్డి తిరుపాల్‌రెడ్డి ప్రారంభించారు. ప్రయోగశాల ద్వారా పరిశీలన అనంతరం నాణ్యమైన విత్తనాలు ఎరువులు రైతుల ముంగిటకే అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ డా.వైఎస్ఆర్ జయంతి, రైతు దినోత్సవం సందర్భంగా ప్రయోగశాల ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతుల సంక్షేమం కోసం గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను, నియోజకవర్గ స్థాయిలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొరత ఇంటిగ్రేటెడ్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌ను నిర్మించి రైతులకు వ్యవసాయరంగంలో కొత్త ఒరవడి సృష్టించారని కొనియాడారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎం.ఉమాదేవి, వైస్ ఎంపీపీ పుష్పలత, ఎంపీటీసీ సభ్యురాలు జేడీ ఇంద్రాణి, స్పంచ్ బోనం సరళ, వైసీపీ నాయకులు మండల కన్వీనర్ ఎన్.శ్రీదర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సుమంత్ యాదవ్, వైసీపీ నాయకులు గుర్రప్ప, ఇతర వ్యవసాయాధికారులు, ముద్దునూరు డివిజన్ వ్యవసాయాధికారులు మధుసూదన్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, అగ్రిల్యాబ్‌వ్యవ సాయాధికారులు ఎస్.సునీల్‌కుమార్‌రెడ్డి, గురు భాస్కర్, ప్రయోగ శాల సహాయ పరిశీలకులు భార్గవ్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, మహాదేవుడు, కాంతమ్మ, క్షేత్రస్థాయి ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్ఆర్‌కు నివాళి

**ప్రొద్దుటూరు అర్బన్ జులై 8, ప్రభాతవార్త**



పేదరికం విద్యకు అడ్డుకారాదని పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనం అందించిన మహనేత వైఎస్ఆర్ అని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు పేర్కొన్నారు. రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డులోని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్‌షిప్ ద్వారా ఎందరో పేద విద్యార్థులకు విద్యకు సహాయం చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జయ చంద్రారెడ్డి, తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శిల్పారామంను సందర్శించిన డాక్టర్ రజిత్ భార్గవ్

**కడప జులై 8, ప్రభాతవార్త**



కడప నగరంలోని శిల్పారామం ను స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ రజిత్ భార్గవ్ ఐఏఎస్ శనివారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ శిల్పారామం రాష్ట్ర పరిపాలన అధికారి డి. శ్యాంసుందర్ రెడ్డి తో కలిసి కళ్యాణ మండపం దగ్గర మొక్కను నాటారు. మండపంలో ఎన్ని పెళ్లిళ్లు జరుగుతున్నాయి శిల్పారామమును సుందరీకరణగా తీర్చిదిద్దారన్నారు. శిల్పా రామం ఎన్ని ఎకరాలు ఉన్నది ఎన్ని బోటింగ్ లు ఉన్నాయి ఎలా పని చేస్తున్నాయని తెలుసుకున్నారు. వన్ టూ డి మినీ థియేటర్ను సందర్శించి ఎన్ని యానిమేషన్ చిత్రాలు వేయడం జరుగుతుందన్నారు. హంపి సిట్టింగ్ ఎన్ని ఉన్నాయి అనగా 200 సిట్టింగ్ ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం రీజినల్ డైరెక్టర్ ఎం రామచంద్ర, శిల్పారామం చీఫ్ పెంచుకుంటూ డైరెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి, మునిరాజు, శివ ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ బావుల వద్ద మోటారు, వైర్లు చోరీ

## ఆందోళనలో రైతులు

**రామాపురం జులై 08, ప్రభాతవార్త**

మండలంలోని శుద్ధ మల్ల పంచాయతీ తొట్టెలపల్లి పంచాయతీ ముగిరెడ్డిగారి పల్లి గ్రామాలలో శుక్రవా రం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రైతుల వ్యవసాయ బోర్లు, బావులు వద్ద ఏర్పాటుచేసిన మోటర్లు వైరు, మోటరు చోరీ చేశారని బాధిత రైతులు శ్రీరాములు, జయరామ్, నరసింహులు, రెడ్డయ్య, చిన్న నరసయ్య, కృష్ణ, రాఘవరెడ్డి. హుస్సేన్, లక్ష్మయ్య తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు మోటారు వైర్లు తీసుకోవడం వల్ల వ్యవసాయం సాగు చేసుకోవడం చేయాలంటే ఇబ్బందిగా ఉందని రైతులు లబోదిబో మంటున్నారు. గతంలో కూడా తమ గ్రామాలలో వ్యవసాయ బావులు బోర్లు వద్ద గుర్తు తెలియని వ్యక్తులు వైర్లు చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు. సంబంధిత అధికారులు చర్యలు తీసు కొని చోరీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. కాగా శుక్ర వారం రాత్రి దొంగ తనం కావించబడ్డ రైతుల వివరాలు కె. రెడ్డయ్య మామిడి తోట నష్టం, మరో బావిలో మోటార్ దొంగతనం, పక్కన రాఘవ రెడ్డి మోటార్ వైరు దొంగతనం, బి. శ్రీరాములు బోర్ వైరు మోటార్ వైరు, బి. జయరామ్ బోర్ బోర్ వైరు, ఏ. రమణ బోర్ వైరు, బి.నరసింహ బోర్ వైరు, బి.చిన్న రసయ్య బోర్ వైరు, ఆర్. కృష్ణా బోర్ వైరు. పైఅధికారులు స్పందించి దొంగలను పట్టుకొని నష్టం జరిగిన రైతులకు న్యాయం చేసి ఇలాంటి సంఘ టనలు మళ్ళి జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# ఘనంగా దర్గా స్వామిజీ 93వ జయంతి ఉత్సవాలు

**రామాపురం జులై 08, ప్రభాతవార్త**



మండలంలోని నీలకంఠ రావుపేట పంచాయతీ శ్రీ దర్బార్ సాయి నగర్‌లో శనివారం శ్రీ సద్గురు దర్గ స్వామీజీ 93వ జయంతి ఉత్సవాలు సద్గురు దర్గా మాతాజీ భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి పూజలు అభిషేకాలు భక్తులు నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాలకు మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులందరికీ స్వామివారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.10వేలు ఇవ్వాలి

## సిపిఐ కార్యదర్శి శ్రీరాములు

**మైదుకూరు జులై 08, ప్రభాతవార్త**



తెలంగాణ తరహాలో ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరముకు పది వేల రూపాయలు అందించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి.శ్రీరాములు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆర్టీసీ సర్కిల్ నందు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని, విత్తనాలు, పురుగు మందులు 80 శాతం సబ్సిడీకి మంజూరు చేయాలని, 55 సంవత్స రములు పైబడిన ప్రతి రైతుకు 10వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, ఉచిత విద్యుత్తును కొనసాగించాలని, వ్యవసాయ విద్యుత్ కు స్మార్ట్ మీటర్లు బిగించ రాదని, అన్ని రకాల పంట రుణాలను 2 లక్షల వరకు మాఫీ చేయాలని డిమాం డ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సి.పి పుల్లయ్య, రైతు సంఘం స్థానిక నాయకులు సుబ్బిరెడ్డి, బి.పీరయ్య, గోపాల్, గోసలమల్లిఖార్జునరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పాల్గొన్నారు.

# టిడిపి తీర్థం పుచుకున్నది ఆపార్టీ వారే

## మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బంగారు రెడ్డి, కౌన్సిలర్లు

**ప్రొద్దుటూరు జులై 8, ప్రభాతవార్త**



టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న ప్రొద్దుటూరు మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ వైసీపీ నాయకుడు కాదని ఏనాడు వైసీపీ జెండా పట్టుకోలేదని మాతో ఒక సెల్ఫీ చూపించిన తాను మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి సవాల్ విసిరారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లా డుతూ టిడిపి లో వరద వర్గంలో ఉన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జేబీవుల ప్రవీణ్ ఆధ్వర్యంలో తిరిగి టిడిపి తీర్థం పుచ్చుకోవడం ఆస్యాస్పదంగా ఉంద న్నారు 22వ వార్డు కౌన్సిలర్ ఇండిపెండెంట్గా పోటీ చేశారని గుర్తు చేశారు. చైర్ పర్సన్ పాణ్యం సావిత్రమ్మ వైసీపీలో చేరినట్లు చూపించగలరా అని ప్రశ్నించారు ముందు నుండి వారు టిడిపిలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. అమరావతిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో టిడిపి పార్టీలో చేరిన వీరు వైసీపీ పార్టీ కోసం కానీ, పార్టీ కార్యక్రమాలలో పాల్గొన్నట్లు గానీ నిరూపిస్తే తాను తన వైస్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇర్ఫాన్ బాష, జిలాని భాష, అనిల్, పాలగిరి ఖాజా ఇదాయత్ వైసీపీ పట్టణా ధ్యక్షుడు కామిశెట్టి బాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**ప్రొద్దుటూరు అర్బన్ జులై 8, ప్రభాతవార్త**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జన్మదినాన్ని పురస్కరించుకొని 30వ వార్డు వైసిపి కౌన్సిలర్ మీగడ దీప్తి భర్త మీగడ చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్త లు శనివారం స్థానిక నాగేంద్రనగర్ లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా వైసీపీ నాయకుడు మీగడ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహా నేత డాక్టర్ వైయస్సార్ ఈ రాష్ట్రానికి చేసిన సేవలు అజరామరమని ఆయన ప్రజల మనసుల్లో ఎల్లప్పుడూ కొలువై ఉంటారన్నారు. కార్య క్రమంలో వార్డు కన్వీనర్ రాచమల్లు విగ్నేశ్వర్ రెడ్డి, రాజుల శివ నారాయణరెడ్డి, ద్వార్సల సుధాకర్ రెడ్డి, బుగ్గేటి ఓబుల్ రెడ్డి, స్వామి దాస్ పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనానికే అగ్రి టెస్టింగ్ ల్యాబ్

## ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు, ఎమ్మెల్యేలు

**ముద్దనూరు జులై 8, ప్రభాతవార్త**



లక్షలాది రూపాయలతో ముద్ద నూరులో ఏర్పాటైన అగ్రి టెస్టింగ్ ల్యాబ్ రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. ముద్దనూరులో నిర్మితమైన డాక్టర్ వైయస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి వీరు ఇక్కడికి విచ్చేశారు. అనంతరం, ఇక్కడి అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల నాణ్యతను పరిశీలించేందుకు, ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందన్నారు. రైతుల ప్రయోజనాలకే ఇక్కడ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు కావడం జరిగిందన్నారు. ముద్దనూరు మాజీ మండలాధ్యక్షుడు కేవీ ముని రాజరెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప, ఎర్రగుంట్ల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఉమాదేవి, ముద్దనూరు మండల ఉపాధ్యక్షురాలు పుష్పలత, సన్మానించడం జరిగింది. ముద్దనూరు ఎంపీటీసీ ఇంద్రాణి ముద్దనూరు మేజర్ గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ వీరాంజనేయ రెడ్డి లతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, అధికారులు









## ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కార్పొరేట్ స్థాయి వైద్యం ముఖ్యమంత్రి లక్ష్యం

### జిల్లా మైనార్టీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్



రాయచోటి, జులై 8 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో వైద్యంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగిందని అన్నమయ్య జిల్లా వైకాప మైనార్టీ విభాగం అధ్యక్షులు ఆసుపత్రి సలహా మండలి చైర్మన్ బేపారి మహమ్మద్ ఖాన్,మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయజూర్ రహ్మాన్ , లు అన్నారు శనివారం 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా బేపారి మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ .ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆదేశాలు మేరకు రాయచోటి పట్టణంలో నిర్మాణం పనులు పరిశీలించారు నిర్మాణరంగం ఎప్పుడు పూర్తవుతుందని పూర్తి చేయడానికి ఏవైనా సమస్యలు ఉన్నాయా తదితర విషయాల పై సంబందిత గుత్తేదారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. నిర్మాణం విషయాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వారికీ సూచించారు. బిల్డింగ్ నిర్మాణం త్వరిత గతిన పూర్తయ్యేలా పనులు చేస్తున్నట్లు గుత్తేదారులు వారికీ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాయచోటి ప్రాంతం చాల వేనుకాబడిన ప్రాంతమన్నారు. అత్యవసర వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందక సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన దుస్థితి ఉండేదన్నారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి రావడంతో అత్యవసర వైద్య సేవలకు సుదూర ప్రాంతాల వెళ్ళవలసిన దుస్థితి ఉండదన్నారు. వంద పడకల నిర్మాణం కోసం ఎంతో మంది రాజి లేని ఉద్యమాలు ధర్నాలు కుడా చేశారన్నారు .జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మన రాజంపేట పార్లమెంట ఎంపి మిథున్ రెడ్డి ,ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వంద పడకల ఆసుపత్రికి జివో రావడం నిర్మాణం పనులు కుడా చక చక కొనసాగాయన్నారు.అంతే కాకుండా గతంలో పూర్తి స్థాయిలో వైద్యులు లేక పోవడంతో వైద్యం కోసం వచ్చే రోగులకు అనేక ఇబ్బందుల ఎదుర్కోవ్వాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుత పరిస్థితులల్లో 23 మంది వైద్యులతో సిబ్బంది కొరత లేకుండా వచ్చేటువంటి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుండడం చాల హర్షనియమన్నారు కౌన్సిలర్ అన్నా సలీం, వైసిపి నాయకులూ సుగావాసి శ్యాం కుమార్ ,టూరిజం డైరెక్టర్ కొత్తమీర ప్రసాద్ ,జావేద్ ,అమీర్ ,కొత్తపల్లి ఇంతియాజ్, మాసాపేట బిసి నాయకులూ దేవేంద్ర కుమార్, ఖాదిర్ బేపారి జబివుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసమే ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ ల్యాబ్

### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



ఎర్రబల్లెలో ఇంటిగ్రేటెడ్ టెస్ట్ ల్యాబ్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడా, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి

రాజంపేట అర్బన్, జులై 8 ప్రభాతవార్త

రైతులకు అన్నివిధాల ప్రయోజనాలు చేకూర్చేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నియోజకవర్గంలోను డాక్టర్ వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం జాతీయ రహదారి పక్కనే ఎస్.ఎర్రబల్లెలో 62 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన టెస్టింగ్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే మేడా, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్‌రెడ్డిలు ప్రారంభించారు. ల్యాబ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే, జడ్‌పి ఛైర్మన్‌లకు అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనం మంచిది అయితే పంట బాగుంటుందని, పంట కళకళలాడితే దిగుబడికి దిగులు ఉండదని, ధరలు బాగుంటే రైతన్న సంతోషంగా ఉంటాడని, అందుకే రైతులు మేలురకం విత్తనాలు అందించేందుకు నకిలీ విత్తనాలతో మోసపోకుండా ఉండేందుకు ఈ ల్యాబ్‌లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. టెస్టింగ్ ల్యాబ్‌లో పాడిపరిశ్రమలకు సంబంధించిన పరీక్షలు కూడా చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎడి రమేష్‌బాబు, పశుసంవర్ధకశాఖ ఎడి ప్రతాప్, స్థానిక వైకాపా నేతలు చొప్పా ఎల్లారెడ్డి, విశ్వనాథ్‌రాజు, ఎంజి పురం ఉపసర్పంచ్ రుద్రరాజు, ఎంపిటిసి మధుబాబు, బోయనపల్లె సర్పంచ్ రాజా, పశువైద్యాధికారిని డాక్టర్ భాగ్యవతి, ల్యాబ్ టెక్నిషియన్‌షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ 74వ జయంతి వేడుకలు



నందలూరు, జులై 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎంపిపి మేడా విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి కార్యకర్తలు, నాయకులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌కు రైతులంటే ఎనలేని ప్రేమని అందుకే రాష్ట్ర ప్రభుత్వం శనివారం రైతు దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని సంక్షేమ ఆంధ్రప్రదేశ్‌గా నిర్మించడంలో వైఎస్ఆర్ ఎనలేని కృషి చేశారన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు చేపడితే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని పోలవరం, వెలిగొండ, పులిచింతల ప్రాజెక్టులు చేపట్టారని, మన ప్రాంతంలో హంద్రీనీవా, వెలిగల్లు, ఝురికోన, నూతికోన వంక ప్రాజెక్టులు వైఎస్ఆర్ హయాంలో నిర్మించినవేనన్నారు. నేడు ప్రతి పేద, మధ్య తరగతి ప్రజలు కార్పొరేట్ హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్నారన్నారు. అనారోగ్యంతో ఉన్న ప్రజలు ఇళ్ల వద్దే వైద్యం పొందుతున్నారన్నారు. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు 10 నిముషాల్లో మన దగ్గరకు అంబులెన్స్ వస్తోందన్నారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 104, 108 లేనని కొనియాడారు. అంతేగాకుండా హైదరాబాదుకు తలమానికమైన అవుటర్ రింగ్‌రోడ్, ఎకనమిక్ డిస్ట్రిక్ట్, వైఎస్ఆర్ ప్రారంభించినవేనన్నారు. పోలవరం కుడి, ఎడమ కాలువలు నిర్మించడం కారణంగా పట్టిసీమను సులభంగా విజయవంతంగా పూర్తి చేయగలిగారని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఆశయాల కొనసాగింపుగా వారి తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి వందకు పైగా పథకాలు పెట్టి క్రమం తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లు, సంచార పశువైద్యశాలలు ఏర్పాటు చేయడం అందులో భాగమన్నారు. గ్రామ సచివాలయాలతో ప్రాచీన చోళుల నాటి స్థానిక పాలనను గుర్తుకు తెచ్చారని, అవినీతికి బంధుప్రీతికి, కులాలు, మతాలు, పార్టీలకతీతంగా ప్రజారంజక పాలనను జగనన్న అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జయంతి సందర్భంగా అమ్మవారి ఆలయానికి ధ్వజారెడ్డి వితరణ



వెంకటరెడ్డిపల్లె అరుంధతివాడకు లారీ సిమెంట్‌ను అందజేస్తున్న ఉప మండలాధ్యక్షుడు ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు రూరల్, జులై 8 ప్రభాతవార్త :

రైల్వేకోడూరు మండలంలోని వెంకటరెడ్డిపల్లె అరుంధతివాడకు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి అమ్మవారి ఆలయ నిర్మాణానికి లారీ సిమెంట్‌ను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అందజేస్తున్నట్లు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి తెలిపారు. ముఖ్యంగా రైల్వేకోడూరు ప్రాంతంలోని అరుంధతియులకు అండగా ప్రతిఒక్క అరుంధతివాడకు మాతమ్మ విగ్రహాలను, ఆలయ నిర్మాణానికి సిమెంట్‌ను అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యానాదిరెడ్డి, హరిక్రిష్ణారెడ్డి, నారాయణరెడ్డి, శివారెడ్డి, భాస్కర్‌రెడ్డితో పాటు పలువురు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు



వృద్ధులకు కేక్ తినిపిస్తున్న చిట్టెం బ్రహ్మానందరెడ్డి.

బద్వేలు అర్బన్, జూలై 08 ప్రభాతవార్త :

దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా చిట్టెం బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అనాధాశ్రమంలో ఉండే అనాధ వృద్ధులకు భోజనాలు, పండ్లు వితరణ చేయడంతో పాటు ప్రత్యేక కేక్ కట్ చేసి పలువురు వృద్ధులకు తినిపించారు. అనంతరం చిట్టెం బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అని, వారి జయంతి పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షిస్తూ, అనంతరం పలువురు వృద్ధులకు కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైస్ ఛాన్సలర్-2 విలేజ్



విపిఆర్ కండ్రికలో ఉద్యాన కళాశాల అధ్యాపకులచే ప్రత్యేక కార్యక్రమం

రైల్వేకోడూరు రూరల్, జులై 8 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని విపిఆర్ కండ్రిక గ్రామంలో విపిఆర్ కండ్రిక పంచాయతి పరిధిలోని ఉద్యానకళాశాల శాస్త్రవేత్త సిహెచ్ రూథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో ప్రత్యేక విలేజ్-2 రైల్వేకోడూరు మండలంలోని దత్తత గ్రామాన్ని కెఆర్ కండ్రికలో రైతులు, శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చియ్యవరం విష్ణు సహకారంతో అగ్రి అడ్వైజర్ బోర్డుమెంబర్ విశ్వేశ్వరరావు, మార్కెట్‌కమిటి యార్డు ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజులు ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రత్యేకంగా ఉద్యాన కళాశాలకు చెందిన శాస్త్రవేత్త సలహాలను పాటించాలని, ముఖ్యంగా మామిడి, అరటి, బొప్పాయ, పసుపు పంటలకు అవగాహన కల్పించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ రూథ్, స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ నిశ్చల, విహెచ్ఎ రాజేష్, ఉద్యాన కళాశాల విద్యార్థులు సంధ్య, సుష్మిత, ఆయేషా, రిష్మిత, అమృత్, ముఖేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్ఆర్ రైతుదినోత్సవ వేడుకలు

### చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి



వైసిపి శ్రేణులతో కలిసి కేక్ కట్‌చేస్తున్న మహేశ్వర్‌రెడ్డి

చిట్వేలి, జులై 8 ప్రభాతవార్త

అపర భగీరథుడు, రైతుల పెన్నిధి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు చిట్వేలిలో వైసిపి నాయకులు గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, వైసిపి పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్ఆర్ సర్కిల్ వద్ద విగ్రహానికి గజమాలను వేసి నివాళులర్పించారు. కేకును కట్‌చేసి పలువురికి పంచిపెట్టారు. వారు మాట్లాడుతూ ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ, పేదలకు గృహాలు ఇలా పలు పథకాలను అమలు చేసి రైతుల గుండెల్లో స్థానం పొందిన ఏకైక ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. తండ్రి ఆశయ సాధకుడుగా నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి - సంక్షేమం అన్న సంకల్పంతో రాష్ట్రంలో పలు పథకాలను అమలు చేస్తూ దేశంలోనే ఆంధ్ర రాష్ట్రానికి ఒక ప్రత్యేకత గుర్తింపును తీసుకొచ్చారని అన్నారు. వైఎస్ఆర్ జయంతిని 'రైతు దినోత్సవం'గా నిర్వహించడం రైతుల పట్ల మహానేతకున్న అభిమానానికి గొప్ప నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణారెడ్డి, ఆకేపాటి వెంకటరెడ్డి, నవీన్, హజరత్‌రెడ్డి, మైనార్టీ నాయకులు అన్సర్‌బక్స్, గులాం, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీయల్లమ్మ జాతర



పీలేరు, జూలై 08 ప్రభాతవార్తః

కలికిరి గ్రామ దేవత శ్రీయల్లమ్మ దేవత తిరుణాలను అత్యంత వైభవంగా జరుగుతున్న శుభసందర్భంగా శ్రీయల్లమ్మ దేవతకు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నాము. శ్రీయల్లమ్మ దేవాలయ ధర్మకర్త రెడ్డివారి అశోక్‌కుమార్‌రెడ్డి కలికిరి గ్రామ సర్పంచి రెడ్డి వారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ,రెడ్డివారి వెంకటరెడ్డి, రెడ్డివారి సురేంద్రరెడ్డి , రెడ్డివారి యోగేష్‌రెడ్డి, రెడ్డివారి వరున్ కుమార్‌రెడ్డిలు కలిసి శనివారం రాత్రి శ్రీయల్లమ్మ దేవతకు పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది.

## శ్రీహరికోటకు ప్రత్యేక బస్ సర్వీసు

### - ఆర్టీసి డిఎం శ్రీనివాసరావు



బద్వేలు అర్బన్, జూలై 08 ప్రభాతవార్త :

బద్వేలు ఆర్టీసి డిపో పరిధిలోని పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, యాజమాన్యం సౌకర్యార్థం బద్వేలు డిపో నుండి శ్రీహరి కోట షార్ (సతీష్ థామస్ అంతరిక్ష కేంద్రం) చంద్రయాన్-3 శాటిలైట్ లాంచింగ్ కావున అందుకుగాను ఈ నెల 13వ తేది ఉదయం 5-30 గంటలకు బద్వేలు బస్ స్టేషన్ నుండి బస్సు బయల్దేరునని, ఈ బస్సు విహారయాత్రగా శ్రీహరికోట, నేలపట్టు (పక్షుల రక్షిత కేంద్రం), పెంచలకోన క్షేత్రం మరియు పులికాట్ సరస్సు క్షేత్రాలు చూపబడునని, కావున విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఈ అంతరిక్ష విజ్ఞాన యాత్రను తిలకించాలని ఆర్టీసి డిఎం శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ యాత్రలో అదనపు చార్జీలు లేకుండా సాధారణ ఛార్జీలతో పాఠశాల, కళాశాల బస్సులు ఏర్పాటు చేయడమైందని, టిక్కెట్ ధర ఎక్స్‌ప్రెస్ 800 రూపాయలు, అల్ట్రా డీలక్స్ 1000 రూపాయలుతో ఈ సర్వీసును ఏర్పాటు చేయడం జరిగిందని, సర్వీస్ రిజర్వేషన్ సౌకర్యం కలదని, ఈ అవకాశాన్ని బద్వేలు ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రభుత్వ చౌక బియ్యం లారీ పట్టివేత

### పోలీసులు 350 బస్తాలు స్వాధీనం



రామాపురం, జులై 8 ప్రభాతవార్త :

మండలంలోని గువ్వల చెరువు సమీపంలో శనివారం ఎ.పి. 02 టిబి 3699 నెంబర్ గల లారీలోఅక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ చౌక బియ్యం 350 బస్తాలు అక్రమంగా తీసుకు వెళుతున్న లారీని ముందస్తు సమాచారం మేరకు కడప విజిలెన్స్ అధికారి ఈదురు భాష పట్టుకొని రామపురం పోలీసులకు అప్పగిపోయినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నూరు మండలం నుంచి బెంగళూరుకు అక్రమంగా ప్రభుత్వ చౌక బియ్యం లారీలో వెళుతుండగా ముందస్తు సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు సిబ్బందితో వెళ్లి గువ్వల చెరువు వద్దకు రాగానే పట్టుకున్నారు. అలాగే బియ్యాన్ని లక్కిరెడ్డిపల్లి కోడంలో స్వాధీనం పరిచారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## ప్రజా సేవకే నిర్వచనం వైఎస్సార్ జీవితం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

వాల్మీకిపురం, జూలై 08 ప్రభాతవార్తః

మాజీ సీఎం దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవితం ప్రజాసేవకు నిర్వచనమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వాల్మీకిపురం, చింతపర్తిలో శనివారం జరిగిన దివంగత మహానేత డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ మహానేత వైఎస్సార్ ని ప్రజాసేవలో ప్రపంచ నాయకులకు ఆయన ఆదర్శనీయుడని కొనియాడారు. రైతులు, పేదల శ్రేయస్సే పరమావధిగా పరిపాలన సాగించిన ఆయన ప్రజల హదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన అమరుడై దశాబ్దన్నర కాలం కావస్తున్నా ఇప్పటికి తెలుగు ప్రజల గుండెల్లో సజీవంగా ఉన్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాటలో అడుగులు వేస్తూ పేదల సంక్షేమానికి పెద్ద పీఠ వేసి రాష్ట్రాన్ని అభివద్ధిలో అగ్రగామిగా నిలిపారన్నారు. దివంగత మహానేత ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా వాల్మీకిపురంలో అన్నదానం, పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నిర్మల, సర్పంచి గంగులమ్మ, ఉప సర్పంచి బిడ్డల కేశవరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు, వైస్ఎంపీపీలు కిరణ్‌కుమార్, వెంకటరమణ, రాయుడు, మహబూబ్‌బాషా, ఫారూఖ్, శ్రీధర్‌రాయల్, లక్ష్మీనారాయణరెడ్డి, మదనమోహన్‌రెడ్డి, కువైట్ ఇబ్రహీం, చికెన్ మస్తాన్, సైఫుల్లా, ఖాద్రి, రఘు, రవి, రమేష్,సురేష్‌కుమార్‌రెడ్డి, శివారెడ్డి, చెంగల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు వైఎస్సార్

### - వైస్ ఎంపిపి యధు భూషణ్‌రెడ్డి



గాలివీడు, జులై 08ప్రభాతవార్త:

రైతు బాంధవుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజవేఖర్‌రెడ్డి అని వైస్ ఎంపిపి మిట్టపల్లి యధుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండ్లో సుస్థితర స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఉచిత విద్యుత్, 108 విద్యార్థులకు ఫీజురిఎంబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ నాఘభూషణ్‌రెడ్డి, జెఏపి కన్వీనర్ ఖాదర్ మొహిద్దీన్, వైకాపా నాయకులు వేణుగోపాల్, సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, గంగాధర్‌నాయుడు బ్రహ్మానంద రెడ్డి, విశ్వనాథరెడ్డి, వెంకటాద్రి, యూత్ లీడర్ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు



సుండుపల్లి, జులై 08ప్రభాతవార్త:

చిన్నగొల్లపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో వైఎస్ జయంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో గ్రామ మమానేత అభిమానులతో కలిసి మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసకొని స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని మరోసారి గుర్తు చేసుకొంటూ ఆరోగ్యశ్రీ, 108 ఉచిత విద్యుత్, ఫీజురీఎంబర్స్‌మెంట్ వంటి పథకాలతో ప్రజల హృదయాల్లో స్థిరమైన స్థానం పొందాడని సర్పంచ్ ప్రసంగించారు.




## మానవత్వం మూర్తీభవించిన మహా నేత వైఎస్ఆర్ : ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు, జులై 8 ప్రభాతవార్త :

మానవత్వం మూర్తిభవించిన మహానేత అవర భగదరుడు రైతుల కన్నులలో వెలుగు నింపిన ఆశాజ్యోతి స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే రాచములు శివప్రసాదరెడ్డి కొనియాడారు. శనివారం డాక్టర్ వైఎస్ఆర్ జయంతి సందర్భంగా మైదుకూరు రోడ్డులోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన నివాళులర్పించారు. ఆనంతరం మున్సిపల్ కార్యాలయంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ ఆర్ ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడని కొనియాడారు. వైయస్సార్ ముఖ్యమంత్రిగా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. రాష్ట్రంలో రైతే రాజు అని రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుపడుతుంది అన్న నినాదంతో రైతుల కళ్ళల్లో వెలుగు నింపిన మహానేత వైఎస్ ఆరే నని అన్నారు. రైతుల గుండెల్లో నాడు రాజన్న, నేడు జగనన్నలకే స్థానం దక్కిందన్నారు. పేదలకు దేవుడులాగా నిలిచి, అపరభగీరధుడుగా మహానేత వైఎస్ఆర్ పేరొందారన్నారు. సంక్షేమానికి పెట్టిన పేరు వైఎస్ఆర్ అని, రైతుల, విద్యార్థుల, బడుగుబలహీన వర్గాల మైనారిటీల సంక్షేమం కోసం ఆలోచించి ప్రతి ఒక్కరికి అండగా నిలిచారన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన వంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వైఎస్ఆర్ పాలన స్వర్ణయుగంగా సాగిందన్నారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు నలుగురు దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలను పంపిణీ చేశారు. అనంతరం నాలుగో వార్డు సచివాలయంలో పనిచేస్తున్న వార్డు వాలంటీర్ మెర్సి కుమార్తె కిడ్నీ చికిత్సకు 20వేల ఆర్థిక సహాయం ఎమ్మెల్యే రాచమల్లు అందించారు. భవిష్యత్తులో పాప ఆరోగ్యంగా ఉండేందుకు చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, చైర్పర్సన్ బి.లక్ష్మీదేవి, నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నర సింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి, వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి, మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ కౌన్సిలర్లు వరి కూటి ఓబులరెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పిట్టా బాలాజీ, కమల్ భాష ఇర్ఫాన్ భాష, వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, ద్వార్శల బామ్మ, రెడ్డి, గురునాథ్ రెడ్డి, మీగడ చంద్రశేఖర్రెడ్డి, పాలగిరి ఖాజా పగిడాల దస్తగిరి, సుధాకర్ మాదిగ, గోపవరం ఉపసర్పంచ్ భీరం రాఘవేంద్రా రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు. మల్లికార్జున యాదవ్, పాల్గొన్నారు.